క్లుప్తంగా

తుడుందెబ్బ ఆవిర్భావ దినోత్సవం

మణుగూరురూరల్: మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయతీ పరిధి గుండిసింగారం గ్రామంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి వర్సా శ్రీనివాస్ తుడుందెబ్బ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సమితిసింగారం సర్పంచ్ బచ్చల భారతి మాట్లాడుతూ.. ఆదివాసీయుల హక్కులు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడడమే ఎజెండా తుడుందెబ్బ ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో కణితి సత్యనారాయణ, వజ్జా వెంకటేష్, వర్సా విజయ్, మట్ట వినోద్, కారం కృష్ణ, సోలం నారాయణ, వర్సా సాయి, బచ్చల సురేష్ పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

చర్ల: మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలోని సండేస్కూల్ విద్యార్థులకు 'మేమున్నాం మీ కోసం' సహాయక కమిటీ పీఆర్‌ఓ దొడ్డా ప్రభుదాసు జనరల్ నాలెడ్జి పుస్తకాలు, ఇంగ్లీష్–తెలుగు డిక్షనరీ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుదాసు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో మేధాశక్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాస్ట్రేట్ చైర్మన్ రెవరెండ్ ఐ.జర్మియా, సంఘ ప్రతినిధులు ఇప్పా ప్రభుదాసు, సండేస్కూల్ టీచర్ మోతుకూరి కావ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చేయూత

బూర్గంపాడు: బూర్గంపాడులోని 42 వరద బాధిత కుటుంబాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ నిత్యావసర సరుకులను అందించింది. ఆదివారం బూర్గంపాడులోని వరద బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.700 విలువైన నిత్యావసర సరుకులను అందించారు. స్థానిక సర్పంచ్ సిరిపురపు స్వప్న, క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు, కోఆర్డినేటర్ ఆరుద్ర సత్యనారాయణ, కార్యదర్శి రేపాక ప్రసాదరావు, పాండురంగాచార్యులు, రంగనాథ చార్యులు, రంజిత్, బీఎస్పీ నాయకులు కేవీ రమణ, కె.శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రజల కోసం పనిచేయాలి

చంద్రుగొండ: తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు ప్రజాగొంతుకై పనిచేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కట్రం స్వామి పిలుపునిచ్చారు. మండలంలోని అయన్నపాలెం గ్రామంలో ఆదివారం ఇంటింటికీ తెలుగుదేశంపార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. తెలంగాణలో భవిష్యత్ తెలుగుదేశం పార్టీదేనన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు వారాధి సత్యనారాయణ, దడిగెల మల్లేష్, కొదుమూరి సత్యనారాయణ, చాపలమడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించండి

మణుగూరురూరల్: మణుగూరు ఏరియాలో పని చేస్తున్న సింగరేణి ప్రైవేట్ కన్వేయన్స్ వాహన డ్రైవర్లకు పెండింగ్ జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్ సింగరేణి యాజమాన్యాన్ని, సంబంధిత కాంట్రాక్టర్లను ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో కన్వేయన్స్ డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైవర్లకు కాంట్రాక్టర్లతో జీతాలు చెల్లించేలా సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకోవాలని కోరారు.

9న ఆదివాసీ దినోత్సవం

ములకలపల్లి: అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 9వ తేదీన గడప గడపకూ ఆదివాసీ ఉత్సవాలు నిర్వహించాలని ఆదివాసీ సేన మండల ఉపాధ్యక్షుడు పర్సిక రమేశ్ పిలుపునిచ్చారు. మండలపరిధిలోని గుర్రాలకుంట గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదివాసీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ఆదివాసీలందరూ ఏకమై తొమ్మిది రోజులపాటు నిరంతరాయంగా ఆదివాసీ ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. తాటి ఆదినారాయణ, వెంకటేశ్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి వినతి

అశ్వాపురం: తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి మెరుగైన వేతనాలు అందించాలని ఏఐటీయూసీ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు ఆదివారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ములుగు ఎమ్మెల్యే సీతక్కను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ప్రతిపక్ష పార్టీగా అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఇళ్లు కేటాయించాలి

భద్రాచలంఅర్బన్: అర్హులైన ప్రతి దళిత కుటుంబానికీ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లడి పాల్ రాజు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. చర్ల, వెంకటాపురం, దుమ్ముగూడెం మండలాల్లో దళితులు లేనట్టు సృష్టించి వాళ్లకు డబుల్ బెడ్‌రూమ్ అందకుండా చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శాంతయ్య జయరాజు, ఏసు, దేగల రాజు, సామేలు, చీకటి దశంబాబు, బర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ జయంతి వేడుకలు

ఉద్యమ నేత, తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఆదివారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్ర భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రెపెసర్ జయశంకర్ అన్నారు. తెలంగాణా ప్రజలలో చైతన్య దివిటీని వెలిగించిన గొప్ప మేధావి జయశంకర్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో వితరణ కార్యక్రమాలు కొనసాగాయి.

– సాక్షి నెట్‌వర్క్


అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్లు, విద్యార్థులు


చంద్రుగొండ: జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


చంద్రుగొండ: ఎంపీడీఓ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు


మణుగూరురూరల్: పూలమాల వేస్తున్న ఎంపీపీ విజయకుమారి


అశ్వారావుపేట ఎంపీపీ కార్యాలయంలో..


మణుగూరురూరల్: ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ ప్రసాద్


అశ్వారావుపేటరూరల్: పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సొసైటీ చైర్మన్ పుల్లారావు


చర్ల: జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


దుమ్ముగూడెం: జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


అశ్వాపురం: టీజేఎస్ ఆధ్వర్యంలో..

గిరిజన గ్రామంలో వైద్య శిబిరం

దుమ్ముగూడెం: మండలంలోని పెద్దకమలాపురం గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. వయోవృద్ధులు, వికలాంగులకు వారివారి ఇళ్లవద్దనే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు మాట్లాడారు. కార్యక్రమంలో లయన్ వై.సూర్యనారాయణ, రాజారెడ్డి, డాక్టర్లు రాజశేఖర్, భాను ప్రసాద్, నాగరాజు, సందీప్, పుల్లారెడ్డి, సర్పంచ్ బాలరాజు, మాజీ ఎంపీపీ ఎ.బాలయ్య, ఎ.శరత్, కారం పుల్లయ్య, కామేశ్వర రావు, దేశప్ప, వెంకట రెడ్డి, ఎంపీడీఓ ముత్యాలరావు, పంచాయతీ సెక్రటరీ వీరు నాయక్, బాలాజీ, అప్పిరెడ్డి రవికుమార్, బాబు మారుతీ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వర్కర్ల నిరసన

ములకలపల్లి: ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. నిరసన కార్యక్రమంలో భాగంగా జీపీ వర్కర్స్‌జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం డప్పువాయిద్యాల నడుమ బోనాలు నెత్తినెత్తుకుని, పోతురాజు వేషం ధరించి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీఓ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ ప్రదర్శన చేశారు.

కార్మికుల సమ్మెకు సహకరించండి

చర్ల: నెల రోజులుగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపి వారి పరిస్థితిని అధికార బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కొలగాని బ్రహ్మాచారి కోరారు. ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, ఎస్సీ సెల్‌మండల అధ్యక్షులు తోటమళ్ల వరప్రసాద్, సీనియర్ నాయకులు దొడ్డి తాతారావులను కలిసిన బ్రహ్మాచారి.. పంచాయతీ కార్మికుల దుస్థితిని వారికి వివరించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని బ్రహ్మాచారి కోరారు. ఆయన వెంట సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కారం నరేష్ ఉన్నారు.

సైబర్ క్రైం కేసు నమోదు

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని అంబసత్రం వీధికి చెందిన ఓ మహిళ ఈ ఏడాది ఏప్రిల్ 4న తన మొబైల్‌కు మెసేజ్ వచ్చిన లింక్ ద్వారా రూ.150 డిపాజిట్ చేసి రూ.320 తిరిగి అకౌంట్‌కు పొందింది. డబ్బులు రెండింతలు అవుతున్నాయనే ఆతృతతో 9 దఫాలుగా సదరు అకౌంట్లలో (గూగుల్ పే, ఫోన్ పే ద్వారా) రూ.1,76,000లు పంపింది. కొన్ని రోజుల తరువాత తన అకౌంట్‌లో పడాల్సిన అదనపు డబ్బులు రాకపోగా, అసలు డబ్బు కూడా రాలేదు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసం పోయినట్లు తెలుసుకున్న మహిళ.. 1930 నంబర్‌కు సైబర్ క్రైమ్ ఫిర్యాదు చేసింది. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. సీఐ నాగరాజు రెడ్డి కేసు నమోదు చేసి, సైబర్ క్రైమ్ వింగ్‌కు బదిలీ చేశారు.

చోరీపై..

పట్టణంలోని ఐటీడీఏ రోడ్డులో నివాసం ఉండే వాలముడి కృష్ణార్జునరావు జామాయిల్ కర్ర సప్లైయర్. కూలీలతో కలిసి అతని ఇంటి వద్ద ఈ నెల 5న నిద్ర పోతుండగా.. ఆ రోజు రాత్రి బ్యాగులోని రూ.20 వేల నగదు, మూడు మొబైల్ ఫోన్లు పోయాయి. ఆదివారం కృష్ణార్జునరావు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ముంపు బాధితులను ఆదుకోవాలి


గుండాల: వరద బాధితులతో మాట్లాడుతున్న పాయం వెంకటేశ్వర్లు

గుండాల: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన కటుంబాలను ప్రభుత్వ ఆదుకోవాలని, కొట్టుకుపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఆళ్లపల్లి మండలంలోని ముంపు గ్రామాలను సందర్శించారు. కోతకుగురై రోడ్లను, దెబ్బ తిన్న పంటలను పరిశీలించారు. బాధితులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మండలంలోని అనారోగ్యంతో ఉన్న పలువురికి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి ముంపు గ్రామాల్లో బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతోగు, రాయిపాడు సర్పంచ్ గలిగె సమ్మక్క, ఈశ్వరి, ఉప సర్పంచ్ బుచ్చిరాములు, పాయం రాంనర్సయ్య, వాసం శ్రీకాంత్, పాయం సత్యనారాయణ, భాస్కర్, సూరయ్య, ఎర్రయ్య, కనకయ్య, శ్రీను, నాగేశ్వరావు, వీరభద్రచారి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాజమ్మ మృతికి నివాళి

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బద్ది రాజమ్మ మృతదేహానికి ఆదివారం గ్రామంలోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ కమటం నరేష్ రవి, మల్లయ్య, శ్రీనివాస్, వెంకన్న, నరేష్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీను, మహేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోత

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం, గంగారం, నారాయణపురం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో నేడు(సోమవారం) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ బి.వెంకటేశ్వర్లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వినాయకపురం సబ్ స్టేషన్‌కు వచ్చే 33కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులంతా గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

ప్యూరిఫైర్ వితరణ

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని కారుణ్య అనాథ ఆశ్రమానికి వాటర్ ప్యూరిఫైర్‌ను కురిచేటి శ్రీనివాస్–రజని దంపతులు ఆదివారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆశ్రమంలో చిన్నారులకు దుస్తులతో పాటు, దోమల మెస్, నిత్యావసర సరుకులు అందించి సహకరించాలని ఆశ్రమ నిర్వాహకులు కోరారు.

బోనాల శోభాయాత్ర

చర్ల: మండల కేంద్రంలో నాగులమ్మ అమ్మవారి బోనాల శోభాయాత్ర ఆదివారం వైభవంగా సాగింది. మండల కేంద్రంలోని సాయినగర్‌లో ఉన్న నాగులమ్మ గుడి వద్ద నుంచి ప్రారంభమైన చర్లలోని పలు వీధుల్లో యాత్ర పూజారి మానికరావు రాజన్న నేతృత్వంలో సాగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిల్లు ప్రవేశంపై హర్షం

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని సుందరయ్య నగర్ కాలనీలో ఆదివారం పాయం సన్యాసి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో భద్రాచలంలో మూడు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాలని బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడంపై కృతజ్ఞతలు తెలిపారు.

విగ్రహాలు బహూకరణ

భద్రాచలం: భద్రాచలం సీతారామ చంద్రస్వామి దేవస్థానంకు భక్తులు ఇత్తడి విగ్రహాలను శనివారం బహూకరించారు. పాల్వంచకు చెందిన పుట్టంరాజు నరసింహారావు, అలివేలు మంగమ్మ దంపతులు సీతారామలక్ష్మణులు, ఆంజనేయ మూర్తులను ఆలయ అధికారులకు అందచేయగా, అర్చకులు పూజలు చేశారు.

రేకుల షెడ్డు ధ్వంసం

దుమ్ముగూడెం: మండలంలోని దుమ్ముగూడెం క్రాస్ రోడ్డులోని బీఆర్‌ఎస్ మండల అధికార ప్రతినిధి యండి.జానీపాషా కారు కోసం వేసిన రేకుల షెడ్డును శనివారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో రేకుల షెడ్డు ధ్వంసమైంది. అందులో ఉన్న కారుకు ఏమీ కాలేదు. రాత్రి వేళల్లో మందుబాబులు ఇష్టం వచ్చిన రీతిలో వాహనాలను నడుపుతూ ప్రజలను భయందోళనలకు గురి చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

వ్యాయామం, యోగా తప్పనిసరి


యోగా శిక్షణలో మాట్లాడుతున్న ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ

దుమ్ముగూడెం: ప్రతీ విద్యార్థి చిన్నప్పటి నుంచే ఆహారాన్ని క్రమపద్ధతిలో తీసుకుంటూ, మానసికోల్లాసం కోసం ప్రతిరోజు వ్యాయామం, సమయానుకూలంగా యోగాసనాలు క్రమం తప్పకుండా వేయాలని డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని రేగుబల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. విద్యార్థినిలతో కలిసి యోగాసనాలు చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. పలు ఆరోగ్య సూచనలు చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ భద్రాచలం అధ్యక్షురాలు మహాలక్ష్మీ, యోగా గురూజీ నరేష్, ఏటీడీఓ నరసింహారావు, పాఠశాల హెచ్‌యం.ధనసరి నాగమణి, రోటరీ క్లబ్ కార్యదర్శి రాజశేఖర్, సభ్యులు పాస్ట్ ప్రెసిడెంట్ బ్రహ్మారెడ్డి, అజయ్ కుమార్, మునికేసవ్, రఫీ, నాగేశ్వరరావు, వసంత రావు, బాలాజీ, పలివెల రవికుమార్, విద్యాసాగర్, చలపతి, నరసింహారావు, స్వరూప్, విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గద్దర్ మృతికి సంతాపం

అశ్వారావుపేట: ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణానికి అశ్వారావుపేటకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం సంతాపాన్ని ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాధనలో గద్దర్ సాహిత్యం, గాత్రం కీలక భూమిక పోషించిందని గుర్తు చేసుకున్నారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఎంపీపీ అధ్యక్షుడు జల్లిపల్లి శ్రీరామమూర్తి, బండి పుల్లారావు, యూఎస్ ప్రకాశరావు తదితరులున్నారు.

ములకలపల్లి: గద్దర్ మృతి విప్లవోద్యమానికి తీరనిలోటని సీనియర్ జర్నలిస్ట్ ఎండి.ఉస్మాన్‌ఖాన్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాలికి గజ్జకట్టి, ఆటపాటలతో ప్రజలతో మమేకమై జీవనం సాగించారని అన్నారు. సానుభూతిని వ్యక్తం చేశారు.

దుమ్ముగూడెం: ప్రజాకవి గద్దర్‌కు తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య జిల్లా సంయుక్త కార్యదర్శి కొమరం దామోదరరావు ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. పేదప్రజల గొంతు మూగబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

జ్వరపీడితులకు పరామర్శ


జ్వర బాధితులను పరామర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం

బూర్గంపాడు: సోంపల్లి గ్రామానికి చెందిన జ్వరపీడితులను కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం ఆదివారం పరామర్శించింది. పాల్వంచ పీహెచ్‌సీలో చికిత్సలు పొందుతున్న జ్వర బాధితులను వారు పరామర్శించి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు డాక్టర్ చందా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. సోంపల్లి గ్రామంలో ఆరోగ్య అత్యవసర పరిస్థితులున్నా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. బూర్గంపాడు మండలంలో సీహెచ్‌సీ, పీహెచ్‌సీలు ఉన్నప్పటికీ సోంపల్లి వాసులు పాల్వంచ పీహెచ్‌సీకి వెళ్లాల్సిన దుస్థితి ఏందుకొచ్చిందని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు, గాదె కేశవరెడ్డి, కణితి కృష్ణ, మహమ్మద్ ఖాన్,బీరం సుధాకర్‌రెడ్డి, బర్ల నాగమణి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, బాగి వెంకట్రావు, కాటం వెంకట్రామిరెడ్డి, గుంటక శేషిరెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

యువత కీలకపాత్ర పోషించాలి

అశ్వాపురం: ఎస్సీ వర్గీకరణ అంతిమ పోరాటంలో మాదిగ యువత కీలకపాత్ర పోషించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని మొండికుంట గ్రామంలోని కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఇసంపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడుగా గుర్రం ప్రసాద్, ఉపాధ్యక్షుడుగా పాడుతూరి కన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా ఇరుగు శ్రీకాంత్, కార్యదర్శిగా మిర్యాల బాలకృష్ణ, ప్రచార కార్యదర్శిగా గొడ్ల సతీష్, కోశాధికారిగా కేసుపాక నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏపూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. యువత దండోరా ఉద్యమంలో పాల్గొని వర్గీకరణ సాధించుకోవాలన్నారు. జిల్లా కోఆర్డినేటర్ దేపంగి రమణయ్య, సీనియర్ నాయకుడు జగన్నాథం పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు అందజేత


విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో శ్రీకృష్ణదేవరాయ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆదివారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు నక్కా ప్రసాద్ తల్లిదండ్రులు నక్కా రామారావు–నర్సింహారత్నంల జ్ఞాపకార్థంగా సుమారు రూ.30 వేల విలువైన నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ దేవరాయ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్, నక్కా ప్రసాద్, సోమరౌతు శ్రీనివాస్, తాళ్లపూడి రాము కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం స్నేహితుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రజనీ టాప్ రాము, సరేళ్ల నరేష్, రేపాక రాంబాబు, సంఘ సేవకులు, స్కూల్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం


మణుగూరురూరల్: స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులు


భద్రాచలంఅర్బన్: కేక్ కట్ చేస్తున్న సహాయ ఫౌండేషన్ నిర్వాహకుడు సుధాకర్

భద్రాచలంఅర్బన్: జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఉన్న సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలను సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సహాయ ఫౌండేషన్ నిర్వాహకులు బిర్రు సుధాకర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న 100 మంది విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిర్రు సుధాకర్, సరిత, సాకేత్, రామారావు, ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో..

అశ్వాపురం: మండల కేంద్రంలో జెడ్పీ స్కూల్‌లో 1986–87లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత స్నేహితులు అందరూ కేక్ కట్ చేశారు. అందరూ కలిసి చదువుకున్న పాఠశాలలో ఏర్పాటు చేసిన మహానుభావుల విగ్రహాలను సందర్శించి పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త దోసపాటి పిచ్చేశ్వరరావు, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, ఓరుగంటి రమేష్, కొర్లకుంట రాంబాబు, వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావు, వీరబ్రహ్మం, రామ్మూర్తి పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: స్నేహితుల దినోత్సవం సందర్భంగా మండలంలో పలువురు తమ మిత్రులకు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టి స్వీకట్లు తినిపించుకున్నారు. వారి జీవితంలో స్నేహం ఎంత విలువైనదో ఒకరికి ఒకరు పంచుకున్నారు. చిన్నల నుంచి పెద్దల వరకు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

మణుగూరురూరల్: మణుగూరు ఏరియాలోని పీవీకాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగుల పిల్లలు తమ పాకెట్‌మనీతో స్నేహితుల దినోత్సవం సందర్భంగా బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ మెటీరియల్‌ను పీకేఓసీ రక్షణ అధికారి, భరోసా వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు ఎం.లింబాబు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారి వరుణ్, సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్‌పాషా, ఎండి అమీనుద్దీన్, మునిమ్, ఉపేందర్, జయకర్, దీపక్, హరీష్, భాస్కర్, బాలవెలుగు నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గాజుల పూర్ణచందర్‌రావు, కార్యదర్శి మీరాహుస్సేన్, సభ్యులు పాల్గొన్నారు.